# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

## జోగుళాంబ గద్వాల

గురువారం 19 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 19, 2023

JOGULAMBA GADWAL

పేజీలు : 12
PAGES


### నేనే ఓ పాట రాశా..

నాటి పాలమూరును చూసి చలించిపోయా.. ఒక్క గోస కాదు.. గంజి కేంద్రాలు పెడుతుంటే బాధ కలుగుతుండే.. ముంబయి బస్సులకు ఆలవాలం.. ఈ పరిస్థితులను చూసి ఉద్యమ సమయంలో నేనే ఓ పాట రాశా.. 'కృష్ణమ్మ ఉంటే ఫలితం ఏమి లేక పాయే.. పాలమూరు, నల్లగొండ, ఖమ్మం మెట్ట పంటలు ఎండిపాయే'.. అని వినిపించా.. తర్వాత అందరి దీవెనలు.. కలిసి కొట్లాడినం.. చావు నోట్లో తల పెట్టినంకనే తెలంగాణ వచ్చింది.

..ముఖ్యమంత్రి కేసీఆర్ మాటల్లో

### లక్ష్మారెడ్డి పట్టుదలకు మారుపేరు

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పట్టుదల ఉన్న నాయకుడు.. ఆయన్ను బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించాలి.. సభలో జన సందోహం.. వారి ఆనందం చూస్తుంటేనే లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం అనిపిస్తుంది'.. అని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పగానే ఒక్కసారిగా బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొన్నది. సభా ప్రాంగణమంతా ఈలలు, కేరింతలతో మార్మోగింది.

లోపలి పేజీల్లో..

# నా గుండెలో పాలమూరు



- సాగునీరు పారించా.. కరువును పోగొట్టా..
- పీఆర్ఎల్ఐ పూర్తయితే పుష్కలంగా జలాలు
- 'ఉదండాపూర్'తో జడ్చర్ల సస్యశ్యామలం
- కరువనేది ఇక కన్నెత్తి కూడా చూడదు..
- రైతుల మొఖాలు తెల్లగవుతున్నాయి
- వలసలకు కేరాఫ్‌గా మార్చింది కాంగ్రెస్సే..
- 24 గంటల కరెంట్ కావాలా.. 3 గంటలు కావాలా?
- ఇక్కడి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు దద్దమ్మలు
- లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి : సీఎం కేసీఆర్

"నడువు.. నడువు రామక్క.. నడుముకట్టి రామక్క..
మన అన్న కేసీఆర్ జడ్చర్లకు వచ్చేనే రామక్క..
కారు గుర్తుకే ఓటేద్దాం రామక్క..
మన లక్ష్మారెడ్డి వచ్చిండే రామక్క'..

.. అంటూ కళాకారుడు ప్రకాశ్ పాడిన పాట సభలో మార్మోగింది.

'పాలమూరు నా గుండెలో ఉంటది.. నాడు కరువు.. వలసలకు కేరాఫ్‌గా ఉండేది.. నేడు ఈ ప్రాంతంలో సాగునీరు పారించా.. కరువును తరిమా.. బీడు భూముల్లో కృష్ణమ్మను పారిచ్చా.. పసిడి పంటలు పండేలా చేశా.. పీఆర్ఎల్ఐ పూర్తయితే మరింత సస్యశ్యామలమై ఈ ప్రాంతం మరో కోనసీమను తలపిస్తుంది. ఇక కరువన్నది కన్నెత్తి కూడా చూడకుండా చూస్తాం.. సంక్షేమ పథకాలు.. సాగు జలాల రాకతో రైతుల మొఖాలు ఇప్పడిప్పడే తెల్లగవుతున్నాయి.. ఇదంతా కేవలం తొమ్మిదేండ్లలోనే చేసి చూపించాం.. నార్లాపూర్, ఏదుల, వట్టెం, కరివెన, ఉదండాపూర్ రిజర్వాయర్ల వద్ద మోటర్లు బిగిస్తున్నారు.. మూడు, నాలుగు నెలల్లో నీళ్లను కండ్ల చూస్తాం.. ఇక పాలమూరు పాలుగారే జిల్లాగా మారుతది'.. అని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో కలిసి సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు దద్దమ్మలు అన్నారు. ఉమ్మడి జిల్లాను అధోగతి పాలు చేశారని, ఇప్పుడేమో అడ్డంపొడవు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.. హస్తం పార్టీకి ఓటేస్తే రైతుబంధుకు రాంరాం.. దళితబంధుకు చెక్ పెడతారని విమర్శించారు.

*- మహబూబ్‌నగర్ (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ జడ్చర్ల, అక్టోబర్ 18*



జడ్చర్లలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలివచ్చిన ప్రజానీకం



ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్, చిత్రంలో బీఆర్ఎస్ జడ్చర్ల అసెంబ్లీ అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


### కూష్మాండదేవీగా జోగుళాంబ..

2

- భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రి ఉత్సవాలు
- దర్శనానికి పోటెత్తిన భక్తులు



కూష్మాండదేవి అవతారంలో దర్శనమిస్తున్న జోగుళాంబ

### ప్రజల్లో మార్పు రావాలి

3

- ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- కారెక్కిన కేటీదొడ్డి, ధరూర్ మండలాలకు చెందిన వివిధ పార్టీల నేతలు